

గాలిలోకి బెలూన్లను ఎగురవేసి తెలంగాణ హరితోత్సవాన్ని ప్రారంభిస్తున్న సీఎం కేసీఆర్, అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుమ్మలూరులో జరిగిన హరితోత్సవం సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, వేదికపై మంత్రులు సబితారెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు కసిరెడ్డి నారాయణరెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, ఎమ్మెల్యేలు జైపాల్‌యాదవ్, అంజయ్యయాదవ్, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనిత హరినాథ్‌రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, కలెక్టర్ హరీశ్, మాజీ ఎమ్మెల్యేలు కేఎస్‌రత్నం, తీగల కృష్ణారెడ్డి, టీఎస్‌టీడీసీ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త తదితరులు



# మన దారులన్నీ పూల తేరులై..

## సమష్టి కృషితోనే హరిత తెలంగాణ సాకారం

- రాష్ట్రంలో 276 కోట్ల మొక్కలు నాటినం
- తొమ్మిదేండ్లలో 7.7శాతం పెరిగిన పచ్చదనం
- ఈ ఏడాది నుంచి ఉచితంగా పండ్ల మొక్కలు
- రంగారెడ్డి జిల్లా తుమ్మలూరు హరితోత్సవంలో సీఎం కేసీఆర్
- తుమ్మలూరులో మహాగని మొక్కనాటిన ముఖ్యమంత్రి

**తెలంగాణ** అంటేనే హరిత రాష్ట్రం.. పచ్చని చెట్లు ఎక్కడి వరకు ఉంటాయో అక్కడి వరకు తెలంగాణ ఉన్నట్లు. ఎక్కడ పచ్చదనం కనిపించదో అక్కడ తెలంగాణ ముగిసినట్లు అని ఉత్తర భారతదేశంలోని పంజాబ్, ముంబై, ఢిల్లీ, డ్రైవర్లు చెబుతున్నరు.. తెలంగాణకు అంత మంచి పేరు వచ్చింది. ఆ పేరును ఇంకా పెంచుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుమ్మలూరులో సోమవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జరిగిన హరితోత్సవంలో సీఎం కేసీఆర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ 'వానలు వాపసు రావాలె, కోతులు వాపసు పోవాలె' అని తెలంగాణలో హరితహారం ప్రారంభించినపుడు కాంగ్రెస్ వాళ్లు ఇదొక హాస్యంలా భావించారని కానీ ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా పచ్చదనం ఉట్టిపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విజయవంతమైన హరితహారంపై ఓ కవి స్పందనను సీఎం ప్రస్తావించారు. దారులన్నీ పూల తేరులై.. అంటూ సాగిన ఆ కవితను వినిపించారు. రాష్ట్రంలో ఇప్పటికే 276 కోట్ల మొక్కలు నాటామని, తొమ్మిది సంవత్సరాల్లో తెలంగాణలో 7.7 శాతం పచ్చదనం పెరిగిందన్నారు. ఈ సంవత్సరం నుంచి ప్రజలకు అవసరమైన పండ్ల మొక్కలను ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ఇది తెలంగాణ ప్రజలందరి సమష్టి విజయం అన్నారు. ఈ హరిత యజ్ఞంలో అటవీ శాఖ అధికారులు, సర్పంచులు అభినందనీయులని కొనియాడారు.

**- రంగారెడ్డి, జూన్ 19 (నమస్తే తెలంగాణ)**

వెల్‌కమ్ సర్ : ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మొక్క అందించి స్వాగతం పలుకుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి



వర్ధిల్లు వెయ్యేండ్లు : పింఛన్ పెంచినందుకు సీఎం కేసీఆర్‌కు దివ్యాంగుడి కృతజ్ఞత





సీటీమార్ ... తీన్‌మార్ సర్కార్






ఎంపీ రంజిత్ రెడ్డితో ముచ్చటిస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో మంత్రి సబితారెడ్డి



కలిసికట్టుగా.. : మొక్కలు నాటేందుకు తరలివస్తున్న విద్యార్థులు



ముఖ్యమంత్రి సభకు హాజరైన అశేష జనవాహిని




మళ్లీ మనదే సర్కార్ : సీఎం కేసీఆర్ సభలో కారు గుర్తుకే మన ఓటు అనే ప్లకార్డులను ప్రదర్శిస్తున్న మహిళలు